మాట్లాడుతున్న ఎంఈవో శ్రీకాంత్

బోథ్ : సమావేశంలో పాల్గొన్న టీచర్లు, అంగన్‌వాడీ, పంచాయతీ కార్యదర్శి, ఐకేపీ సీసీలు

బజార్‌హత్నూర్ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

బడీడు పిల్లలను చేర్పించాలి

- ఎంఈవో శ్రీకాంత్
- ఈనెల 3 నుంచి 19వ తేదీ వరకు బడి బాట కార్యక్రమాలు
- ప్రచార బోర్డులతో గ్రామాల్లో ర్యాలీలు చేయాలి
- ఇంటింటా ప్రచారం నిర్వహించాలి

తాంసి, మే 31 : బడీడు పిల్లలను బడిలో చేర్పించడానికి జూన్ 3 నుంచి 11 తేదీ వరకు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న బడిబాటను విజయవంతం చేయాలని ఎంఈ వో శ్రీకాంత్ సూచించారు. శుక్రవారం మండలంలోని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయ న మాట్లాడారు. జూన్ 3 నుంచి 11 వరకు చేపట్టనున్న బడిబాట, 12 నుంచి 19 వరకు చేపట్టనున్న రోజువారి కార్యక్రమాలపై మండలాధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బాట కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులతో పాటు ప్రజాప్రతినిధులను, స్వయం సహా య సంఘాలు, విలేజ్ ఆర్గనైజేషన్లు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులను భాగస్వాములను చేయాలన్నారు. చదువుకు దూరంగా ఉంటున్న బడి ఈడు పిల్లలను గుర్తించి అంగన్‌వాడీలు, పాఠశాలల్లో చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలపై తల్లిదండ్రులకు నమ్మకం కలిగించాలన్నారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ బడుల్లో అన్ని వసతులు కల్పిస్తూ డ్యూయల్ డెస్క్‌లు, డిజిటల్ తరగతులు నిర్వహిస్తున్నారని తెలిపారు. జూన్ 3న బడిబాటపై గ్రామాల్లో సమావేశాలు, 4న ఇంటింటికి తిరిగి బడి ఈడు పిల్లలను గుర్తించడం, 5 నుంచి10 వరకు అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి తల్లిదండ్రులకు చదువుపై అవగాహన కల్పించాలన్నారు. 11న గ్రామసభ ఏర్పాటు చేసి 3 నుంచి 10 వరకు చేపట్టిన కార్యక్రమాలను చర్చించాలన్నారు. 12న పాఠశాలలను ప్రారంభించి నూతన విద్యార్థులకు స్వాగతం పలకాలన్నారు. 13న తొలిమెట్టు, 14న సామూహిక అక్షరాభ్యాసం, 15న గర్ల్ చైల్డ్ ఎడ్యుకేషన్, 18న డిజిటల్ తరగతులపై అవగాహన, 19న ఆటల పోటీలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్, తహసీల్దార్ లక్ష్మి, ఎస్సై శివరాం, ఎంపీవో స్వప్న శీల, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ముథోల్ : మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి ఆశ్వద్ హైమద్

ఖానాపూర్ రూరల్‌లో

ఖానాపూర్ రూరల్, మే 31 : బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రత్యేకాధికారి సీపీవో బాబురావు పేర్కొన్నారు. ఖానాపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం వివిధ శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. 3 నుంచి నిర్వహించే బడిబాట కార్యక్రమంను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యాహక్కులో భాగంగా 6 సంవత్సరాల నుంచి 14 సంవత్సరాల పిల్లలు తప్పనిసరిగా పాఠశాలకు పంపేలా అధికారులు చూసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా అందజేసే దుస్తులు, పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, ఉపకార వేతనాలు, డిజిటలైజేషన్ తరగతులపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించేలా క్షేత్ర స్థాయిలో చర్యలు తీసుకోవాలన్నారు. నిరాక్షరాస్యత లేని గ్రామాలను నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి ప్రేంసాగర్, ఎంపీడీవో సునిత, తహసీల్దార్ శివరాజ్ పాటేల్, జేఈ కృష్ణలు పాల్గొన్నారు.

జైనథ్(బేల)లో..

జైనథ్(బేల), మే 31 : బేల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బడిబాట సన్నాహక సమావేశంలో ఎంఈవో శ్రీనివాస్ మాట్లాడారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు అందుబాటులో వచ్చాయని ఈ విషయాన్ని తల్లిదండ్రులు, పోషకులతో మాట్లాడి వారిలో చైతన్యం తీసుకువచ్చి విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలన్నారు. ఆర్పీ ప్రభాకర్ బడిబాట ప్రణాళికను వివరించారు. ఇక్కడ ఐకేపీ ఏపీఎం రాజారెడ్డి , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోల నర్సింలు, కుర్ర రమేశ్, జాడి సుదర్శన్, అంగన్‌వాడీ పర్యవేక్షకురాలు సుజాత, ఎంఐఎస్ మిథున్, సీఆర్పీలు వెంకన్న, విజయ్, ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

బజార్‌హత్నూర్‌లో

బజార్‌హత్నూర్ మే 31: బడిఈడు పిల్లలను పాఠశాలలో చేర్పించడానికి విద్యార్థుల తల్లిదండ్రులు ముందుకురావాలని ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికలో మండలంలోని అన్నిశాఖల అధికారులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈకార్యాక్రమంలో నోడల అధికారి కిషన్‌గుప్తా, డిప్యూటీ తహసీల్దార్ హరిలాల్, పీఆర్ఏ ఈ నర్సింగ్, ఎంపీవో అతుల్‌కుమార్, ఐకేపీ ఏపీఎం గణేష్, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సుపర్‌వైజర్లు, పంచాయతీ కార్యాదర్శులు తదితరులు పాల్గొన్నారు.

గుడిహత్నూర్‌లో..

గుడిహత్నూర్, మే 31 : ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులతోపాటు నాణ్యమైన విద్య అందిస్తున్నారన్నా నమ్మకం పిల్లల తల్లిదండ్రులలో కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఎంఈవో ఆర్ నారాయణ, ఎంపీడీవో అబ్దుల్ హై అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా గుడిహత్నూర్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ, ఐకేపీ సీసీలు, వీవోలు, పంచాయతీ కార్యదర్శులకు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సంతోష్, గోపాల్‌సింగ్ తిలావత్, దేవదాస్ పాల్గొన్నారు.

బైంసాటౌన్‌లో

బైంసాటౌన్, మే, 31 : బడిబాట, అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపడుతున్న అభివృద్ధి పనులపై శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంఈవో సుభాష్, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి సమావేశం నిర్వహించారు. జూన్ 5వ తేది నాటికి అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తి చేయాలన్నారు. విద్యార్థుల సంఖ్య పెంచే బాధ్యత ఉపాధ్యాయులదేనని సూచించారు. కార్యక్రమంలో మండల హెచ్ ఎంలు, అధికారులు పాల్గొన్నారు.

తానూర్‌లో

తానూర్, మే, 31 : మండల ప్రత్యేక అధికారి ఆశ్వద్ హైమద్ వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి మొహన్‌సింగ్, తహసీల్దార్, లింగమూర్తి, ఎస్ఐ లోకం సందీప్, పశువైద్యాధికారి గోపాల్ మహాజన్ పాల్గొన్నారు.

పెంబిలో

పెంబి, మే 31: ప్రభుత్వ పాఠశాల్లోనే ప్రభుత్వం నాణ్యమైన విద్యనందిస్తుందని మండల ప్రత్యేక అధికారి మధుసుధన్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమాకాంత్, తహసీల్దార్ లక్ష్మన్, ఉన్నారు.

భీంపూర్‌లో

భీంపూర్, మే 31 : రైతువేదికలో శుక్రవారం ఎంపీడీవో గోపాలకృష్ణరెడ్డి బడిబాట సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సమీర్‌హై మద్, నోడల్ అధికారి శ్యాంసుందర్, హెచ్ఎంలు , ఐకేపీ వీవో ప్రతినిధులు, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నార్నూర్‌లో

నార్నూర్, మే 31: గాదిగూడ మండల కేంద్రంలోని రైతువేదిక భవనంలో ఎంఈవో రాపెల్లి ఆశన్న మండలశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలతో సమావేశం నిర్వహించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు.

సోన్‌లో

సోన్, మే 31: ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు కల్పిస్తుందని ప్రతి విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా చూడాలని జడ్పీసీఈవో గోవింద్ అన్నారు. శుక్రవారం సోన్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ సమావేశ మందిరంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమాన్ని ఈనెల 3 నుంచి ప్రారంభమవుతున్న దృష్ట్యా ప్రతి గ్రామంలోని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా చూడాలన్నారు. ఎంపీడీవో సురేశ్, ఎంపీవో కలీం, ఏపీఎం గంగామణి, ఉన్నారు.

కుంటాలలో

కుంటాల, మే, 31: రైతు వేదికలో జరిగిన సమీక్ష సమావేశంలో డీపీవో శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం బడిబాటను విజయవంతం చేయాలని, బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించాలని, ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్ ఖాన్, ఎంపీడీవో ఎంఏ అబ్దుల్ రహీం, ఏఎస్ఐ రాందాస్ పాల్గొన్నారు.

పొన్నారిలో విత్తన దుకాణాన్ని తనిఖీ చేసిన మండలాధికారులు

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

తాంసి, మే 31 : మండలంలోని విత్తన దుకాణదారులు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ శివరాం అన్నారు. శుక్రవారం మండలంలోని కప్పర్ల, పొన్నారి గ్రామాల్లో విత్తన దుకాణాలను వ్యవసాయ అధికారి రవీందర్ మండల టాస్క్ ఫోర్స్ టీమ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పత్తి విత్తనాల స్టాక్ వివరాలు అడిగి తెలుసుకొని వివరాలు ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు అవసరమైన విత్తనాలను మాత్రమే అందించాలని సూచించారు. నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మి, వ్యవసాయ విస్తరణాధికారి శివప్రసాద్, యోగిరాజ్, సాయికుమార్, చింతలపల్లి రాము పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో విత్తనాలు

పిప్పర్‌వాడలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో వివేక్

జైనథ్, మే 31 : రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులు ఆందోళన చెందవద్దని మండల వ్యవసాయాధికారి వివేక్ సూచించారు. శుక్రవారం మండలంలోని పిప్పర్‌వాడలో విత్తనాలు కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే రకమైన కంపెనీలు కాకుండా అన్ని రకాల విత్తనాలకు విత్తు కోవాలన్నారు. జిల్లాకు రూ.10 లక్షల 40 వేల విత్తనాల ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. విత్తనాలు కొన్న వెంటనే రసీదులు భద్రపర్చుకోవాలన్నారు. గుర్తు తెలియని వ్యక్తుల వద్ద లూజ్ విత్తనాలు కొనుగోలు చేయొద్దన్నారు. కార్యక్రమంలో ఏఈవో ప్రణిత, రైతులు పాల్గొన్నారు.

గడువులోగా లక్ష్యాన్ని పూర్తి చేయాలి

బోథ్, మే 31 : స్వయం సహాయక సంఘాల్లో ఉన్న మహిళలు యూనిఫాం కుట్టే కార్యక్రమాన్ని జూన్ 6వ తేదీలోపు పూర్తి చేయాలని డీఆర్డీఏ పెన్షన్ డీపీఎం శేషరావ్ అన్నారు. శుక్రవారం మండలంలోని 9 క్లస్టర్ పరిధిలో ఏర్పాటు చేసిన బట్టల కుట్టు మిషన్ కేంద్రాలను మండల సమాఖ్య అధ్యక్షురాలు ప్రేమల, ఏపీఎం మాధవత్‌తో కలిసి మండలంలో యూనిఫాం కుడుతున్న కేంద్రాలను తనిఖీ చేశారు. వారి వెంట కంప్యూటర్ ఆపరేటర్ అశోక్, జ్యోతి వర్మ, సీసీలు, వీవోఏలు, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఆరోతరగతి జాబితా విడుదల

కుంటాల, మే 31: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఆరవతరగతి ప్రవేశ పరీక్షకు సంబంధించిన ఎంపిక జాబితాను జిల్లా విద్యాధికారి ఏ. రవీంధర్ రెడ్డి శుక్రవారం విడుదల చేసినట్లు ఆదర్శ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రసాద్ తెలిపారు. ఇట్టి జాబితాను పాఠశాల నోటీసు బోర్డులో ప్రదేశపెట్టామన్నారు. ఎంపికైన విద్యార్థులు ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, బోనఫైడ్, అప్లికేషన్ ఫామ్‌తో జూన్ 3,4,5 తేదీలలో పాఠశాల కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

సమయపాలన పాటించాలి

ఖానాపూర్ టౌన్, మే 31 : అంగన్‌వాడీ టీచ ర్లు, ఆయాలు సమయపాలన పాటించాలని సీడీపీవో సరిత అన్నారు. శుక్రవారం సీడీపీవో కార్యాలయంలో ఖానాపూర్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని లబ్ధిదారులకు అందించాలని సూచించారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-327724-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

ఆర్థిక సాయం

కడెం, మే 31: మండలకేంద్రంలోని గిరిజన కుటుంబానికి చెందిన బాపురావు శుక్రవారం వడదెబ్బతో మృతిచెందగా, బాధిత కుటుంబానికి స్థానిక బీజేపీ నాయకుడు అరమవేణి రవీందర్‌గౌడ్ అంత్యక్రియలకు అవసరమైన ఆర్థిక సాయం చేశారు.

ఘనంగా ఆహల్యాబాయి జయంతి

తానూర్, మే, 31 : మండల కేంద్రం తానూర్‌తో పాటు మండలంలోని దహెగాం, సింగన్‌గావ్, తొండాల, జవులా(కే) గ్రామాలలో శుక్రవారం రాణి ఆహల్యాబాయి హోల్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి సచిన్‌పాటక్, మాజీ సర్పంచులు తాడేఆర్ విఠల్, జాదవ్ మాదవ్‌రావ్‌పటేల్, దార్మోడ్ రాములు, సోసైటీ డైరెక్టర్ హున్‌గుందే పుండ్లిక్, నాయకులు పాల్గొన్నారు.

ముథోల్‌లో

ముథోల్, మే, 31 : మండల కేంద్రమైన ముథోల్‌లో కురుమ సంఘం ఆధ్వర్యంలో రాజమాత అహిల్య బాయి హోల్కర్ 299వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సాయినాథ్, శంకర్, పోతన్న ఉన్నారు.

ఐచర్ వ్యాన్ పట్టివేత

తానూర్, మే, 31 : మహారాష్ట్రలోని ధర్మబాద్ నుంచి తానూర్ మండలానికి ఇసుక లోడ్‌తో వస్తున్న ఐచర్ వ్యాన్‌ను పట్టుకున్నట్లు ఎస్ఐ లోకం సందీప్ తెలిపారు. వాహనాన్ని తహసీల్దార్‌కు తరలించగా తహసీల్దార్ లింగమూర్తి ఐచర్ వ్యాన్ ఇసుక బండికి రూ . 25 వేలు జరిమాన విదించినట్లు తహసీల్దార్ లింగమూర్తి తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని తహసీల్దార్ పేర్కొన్నారు.

6 నుంచి సహకార ఎన్నికలు

ఎదులాపురం, మే 31 : రాష్ట్ర సహకార సంఘల ఎన్నికల అథారిటీ హైదరాబాద్ అదేశాల మేరకు ఈనెల 6 నుంచి సహకార సంఘ ఎన్నికలు నిర్వహించబడతాయని జిల్లా సహకార అధికారి బి మోహన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మత్స్య సహకార సంఘం (2), జాయింట్ ఫార్మింగ్ సహకార సంఘం(14), లెబర్ కాంట్రాక్టు సహకార సంఘ(8) షెడ్యూల్ ప్రకారం ఎన్నికల నిర్వహించుకోగలరని తెలియజేశారు.

విత్తన డీలర్‌పై కేసు నమోదు

ఎదులాపురం, మే 31 : డిమాండ్ రాశి659 పత్తి విత్తనాలను రైతులకు ఇవ్వకుండా, వ్యవసాయ అధికారులకు స్టాక్ వివరాలను చూపించకుండా మోసం చేసిన డీలర్ వామన్‌రాము పై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు శుక్రవారం వన్ టౌన్ సీఐ కె.సత్యనారాయణ తెలిపారు. పట్టణంలోని విత్తన డీలర్‌షాపులను తనిఖీ చేయగా బయటపడ్డారు. ఈమేరకు అగ్రికల్చర్ ఏవో వెండి విశ్వమిత్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ నారాయణ కేసు నమోదు చేసి నట్లు తెలిపారు.

అనాథకు అంత్యక్రియలు

సోన్, మే 31: నిర్మల్ మండలంలోని కొండా పూర్ గ్రామానికి చెందిన అల్లం నర్సవ్వకు గ్రామస్తులు అంత్యక్రియలు నిర్వహించారు. గత కొద్ది రోజుల నుంచి నర్సవ్వ అనారోగ్యం తో బాధపడుతూ శుక్రవారం మృతి చెందింది. అయితే ఈమెకు ఎవరూ లేకపోవడంతో గ్రామ మాజీ సర్పంచ్ నవాత్ గంగాధర్, పంచాయతీ కార్యదర్శి ఆనంద్‌ల ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు.

సమస్యల పరిష్కారానికే మార్నింగ్ వాక్

మహిళ లను సమస్యలు అడుగుతున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

ఉట్నూర్, మే 31 : ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే మార్నింగ్ వాక్ నిర్వహిస్తున్నామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని బోయవాడ, ఎన్‌టీఆర్‌నగర్, హనుమాన్ నగర్, మేదివాడ, మొమిన్‌పుర కాలనీలలో ఉదయం మార్నింగ్ వాక్ ద్వారా స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకే తాను మార్నింగ్ వాక్ నిర్వహిస్తున్నామన్నారు.అలాగే ప్రభుత్వం ఇచ్చిన పథకాలను దశల వారిగా అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, స్థానిక కాలనీవాసులు, కార్యకర్తలు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

ఉట్నూర్ రూరల్, మే 31: ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత పొందుతామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం మండలంలోని వేణునగర్ గ్రామంలో నిర్వహించిన హనుమాన్ ఆలయ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గుర్తు తెలియని మహిళ మృతి

నిర్మల్ చైన్‌గేట్, మే 31 : నిర్మల్ పట్టణంలోని ఇందిరానగర్‌లో గుర్తుతెలియని మహిళ మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని ఇందిరానగర్‌లో అద్దె ఇంటిలో ఉంటూ కూలీ పనులు చేసుకుంటూ కొంతకాలంగా ఒంటరిగా ఉంటుంది. గురువారం రాత్రి మూర్ఛ వ్యాధితో మృతి చెందింది. శుక్రవారం మహిళ బయటకు రాకపోవడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. మహిళ 45 నుంచి 50 ఏళ్లు ఉంటుందని పంచనామ నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. తెలిసిన వారు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

కారు ఆటో ఢీ ఇద్దరికి గాయాలు

నర్సాపూర్ జి, మే 31 : మండలంలోని నసిరాబాద్ వద్ద శక్రవారం కారు ఆటో డీ కోని జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాల య్యాయి. పోలీసులు తెలిపిన ప్రకారం భైంసా నుంచి నిర్మల్ వైపు వెళ్తున్న కారు నసీరాబాద్ వద్ద ఆటో కారును ఢీకొంది. ఆటో పల్టీలు కొట్టడంతో బస్టాండ్ వద్ద నిలుచున్న నసిరాబాద్‌కు చెందిన బి రాములుకు, ఆటో డ్రైవర్ జావేద్‌కు గాయాలయ్యాయి. స్థానికులు 108లో వారిని నిర్మల్‌కు తరలించారు. ప్రమాదం జరిగిన వెంటనే ఘటనా స్థలం నుంచి పారిపోయి రాంపూర్‌లో గల ఒక స్కూల్లో కారును నిలుపగా పోలీసులు వాహనాన్ని పట్టుకున్నారు.

ఆశకార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి

ఎదులాపురం, మే 31 : ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్య దర్శి అన్న మొల్ల కిరణ్ అన్నారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ఏవో అరవీంద్‌కు వినతి పత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆశా వర్కర్లకు కొత్తగా పరీక్ష నిర్వహించి కొత్తగా ఆశాల జ్ఞాపకశక్తిని మళ్ళీ నిరూపించుకోవాలని చెప్పడం సమంజసం కాదని అన్నారు. కోవిడ్ సమయంలో ఆశావర్కర్లు కీలకపాత్ర పోషించారని డబ్ల్యుహెచ్‌వో గుర్తింపు ఇచ్చిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ తీసుకున్న నిర్ణయం వెంటనే విరమించుకోవాలని ఆశావర్కర్ల సమస్యలను పరిష్కారిం చాలన్నారు. ఇక్కడ జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న, ఉపాధ్యక్షుడు అగ్గిమల్ల స్వామి, ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం. సుజాత, ఆశాకార్యకర్తలు అర్చన, పుష్ప, సురేఖ, లక్ష్మీ, స్వప్న ఉన్నారు.

నిబంధనలు పాటించాలి

ఎదులాపురం, మే 31: ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రైవేట్ ఆసుపత్రులు నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్ హెచ్చరించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శివప్రియ నర్సింగ్ హోమ్‌ను ఆకస్మికంగా డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్, డిప్యూటీ డీఎంహెచ్‌వో(మాతాశిశు సంరక్షణ కార్యక్రమ అధికారి) సాధనలు కలిసి తనిఖీలు చేపట్టారు. ఆసుపత్రికి సంబంధించిన రికార్డులు, పరిశీంచారు. లింగ నిర్ధారణ నిషేద చట్టం, ఎంటీపీ, యాక్ట్,సాధారణ ప్రసవాలపై పలుసూచనలు చేశారు. ఆసుపత్రికి రిజిస్టర్ల నిర్వహణ సరిగలేకపోవడంతో నోటీసు జారీ చేశామన్నారు. గుర్తిచిన లోటుపాట్లను మరో సారి తనిఖీలు చేస్తున్న సమయంలో లోటుపాట్లు సరిచేసుకోవాలన్నారు. ఐడీఎస్‌పీ అధికారి డాక్టర్ అశోక్, మాస్ మీడియాఅధికారి వెంకట్ రెడ్డి,ఉన్నారు.

వినతి పత్రం అందజేత

నిర్మల్ అర్బన్, మే 31 : భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం డీఈవో రవీందర్ రెడ్డికి ఫిజికల్ సైన్స్ ఫోరం ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా ఫోరం అధ్యక్షుడు నారాయణ వర్మ మాట్లాడుతూ పాఠశాలల్లో గణిత శాస్త్రం ఉపాధ్యాయులు ఉన్నప్పటికి ఆరు, ఏడు తరగతి గణిత సబ్జెక్టులను ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు బోధించడంతో వారిపై అదనపు బారం పడుతుందని అన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్, వినోద్ కుమార్, పూర్ణచంద్, రాజేశ్వర్ రెడ్డి, నారాయణ వర్మ తదితరులున్నారు.

యూనిఫామ్‌ల పంపిణీకి సిద్ధం

నార్నూర్, మే 31 : ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభానికి ముందే బడిపిల్లలకు యూనిఫామ్ పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని ఐకేపీ ఏపీఎం మైస రమేశ్ అన్నారు. మహిళా శక్తి టైలర్స్‌కు శుక్రవారం పంపిణీ చేయడం జరిగింది. మండలంలోని మొత్తం 74పాఠశాలలకు పంపిణీ చేయును న్నట్లు తెలిపారు. జూన్ 6వ తేదీలోపే యూనిఫామ్‌లను అప్పగించాలని సూచించారు.

షీటీం అవగాహన

సోన్, మే 31 : నిర్మల్ మండలంలోని తల్వేద గ్రామంలోని శుక్రవారం ఉపాధిహామీ జరిగే ప్రదేశంలో మహిళల రక్షణపై షీటీం సిబ్బంది అవగాహన కల్పించారు. మహిళలు ఆపద సమయంలో 100, షీటీం నెంబరు 87126 59550, ఒకవేళ సోషల్ మీడియలో హరాస్మెంట్, సైబర్ క్రైమ్‌కు గురి అయితే తక్షణమే 1930కు, పోలీసులకు కాని సంప్రదించాలన్నారు. షీటీం సిబ్బంది డబ్ల్యు పీసీ రమాదేవి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

హెచ్ఎంకు సన్మానం

తాంసి, మే 31 : మండలకేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానో పాధ్యాయుడిగా విధులు నిర్వహించి శుక్రవారం ఉద్యోగ విరమణ పొందిన భోస్లే శివాజీని శాలువాతో సన్మానించారు. తహసీల్దార్ లక్ష్మి, ఎంపీడీవో మోహన్ రెడ్డి, ఎంఈవో శ్రీకాంత్, ఎస్సై శివరాం, మండల ఉపాధ్యాయులు, ఎంఆర్సీ కార్యాలయ సిబ్బంది ఉ